నేరాల అదుపులో అప్రమత్తం : డిఐజి

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

సచివాలయాల్లోని మహిళా సంరక్షణ కార్యదర్శులు నేరాల అదుపునకు కీలకపాత్ర పోషించాలని ఏలూరు రేంజ్ డిఐజి జి.పాల్‌రాజు సూచించారు. సామాజిక సర్వేలో భాగంగా మహిళా పోలీసులు కృష్ణాజిల్లా గన్నవరంలోని ఒక ప్రాంతంలో సర్వే చేస్తూ... వివాహేతర సంబంధాల నేపథ్యంలో నేరాలపై వివరాల సేకరణలో వ్యక్తిగత సమాచారంలో గోప్యతకు భంగం కలిగిలే వ్యవహరించారంటూ వచ్చిన ఆరోపణలపై ఏలూరులోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో డిఐజి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏలూరు జిల్లా ఎస్‌పి రాహుల్‌దేవ్ శర్మ, పశ్చిమ ఎస్‌పి యు.రవిప్రకాష్, కృష్ణాజిల్లా ఎస్‌పి జాషువా ఉన్నారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ ఇంటింటా సర్వే చేస్తున్న మహిళా సంరక్షణ కార్యదర్శులు వ్యక్తిగత సమాచారాన్ని తెలుసుకుంటున్నారనే ప్రచారంలో వాస్తవం లేదని చెప్పారు.

కౌలురైతుకు వ్యవ'సాయమేది'..!

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఆరుగాలం కష్టపడి పండించే కౌలురైతులపై ప్రభుత్వానికిగానీ, అధికారులకుగానీ కనికరం లేకుండా పోయింది. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా వ్యవసాయ సాగులో అత్యధిక మంది కౌలురైతులే ఉన్నారు. అధికారుల లెక్కల ప్రకారం చూసినా రెండు జిల్లాల్లో మూడు లక్షల మంది వరకూ కౌలురైతులున్నారు. జిల్లా వ్యవసాయ సాగులో 75 శాతం వీరే సాగుచేస్తున్నారు. కౌలురైతులందరికీ కౌలుకార్డులు జారీచేసి పంటరుణాలివ్వాల్సి ఉన్నప్పటికీ ప్రభుత్వంగానీ, అధికారులుగానీ అటువైపు ఆలోచన చేయడం లేదు. రెండు జిల్లాలోనూ నిర్ధేంచుకున్న కౌలుకార్డుల లక్ష్యం కేవలం లక్షా 36 వేలు మాత్రమే. పశ్చిమగోదావరి జిల్లాలో 79 వేలు, ఏలూరు జిల్లాలో 57 వేలు కార్డులు ఇవ్వాలని లక్ష్యం పెట్టుకున్నారు. ఈ లక్ష్యం ప్రకారం చూస్తే దాదాపు మరో లక్షన్నర మంది కౌలురైతులను కౌలుకార్డులకు దూరం చేశారు. అధికారుల లక్ష్యం మేరకైనా కౌలుకార్డులు మంజూరు కాలేదు. కౌలుకార్డుల మంజూరులో నిర్లక్ష్యం.. బ్యాంకుల నుంచి పంటరుణాలు ఇవ్వడంలోనూ కొనసాగుతోంది. గతంలో కౌలురైతులకు రుణాల మంజూరులో వ్యవసాయశాఖ అధికారులు ప్రత్యేక దృష్టిసారించి బ్యాంకు అధికారులతో మాట్లాడేవారు. దీంతో కౌలుకార్డు ఆధారంగానీ, రైతులను గ్రూపులుగా ఏర్పాటు చేసైనా పంటరుణాలు మంజూరు చేసేవారు. గత ప్రభుత్వ హయాంలో రైతుసంఘాలు, రైతులు పోరాట ఫలితంగా కౌలురైతులకు రూ.వెయ్యి కోట్ల వరకూ బ్యాంకులు రుణాలిచ్చిన పరిస్థితి ఉంది. వైసిపి ప్రభుత్వంలో కౌలురైతుల గురించి పట్టించుకోవడం లేదు. కౌలుకార్డులు, మంజూరైన రుణాలు లెక్కలు సైతం వ్యవసాయ అధికారులుగానీ, బ్యాంకు అధికారులుగానీ చెప్పడం లేదు. కౌలురైతులకు బ్యాంకు రుణాలందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టిన దాఖలాల్లేవు. ఏలూరు జిల్లాలో పరిస్థితి మరింత దారుణంగా ఉంది. ఈ జిల్లాలోని వ్యవసాయశాఖ జిల్లా అధికారులు రైతుల గురించి ఆలోచించే పరిస్థితి కూడా లేకుండా పోయిందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఖరీఫ్‌లో కౌలురైతులకు

పంటరుణాల మంజూరులో తీవ్ర నిర్లక్ష్యం
పూర్తిస్థాయిలో అందని కౌలుకార్డులు
రబీలోనైనా రుణాలందించేనా
కౌలురైతుల గోడుపట్టని వ్యవసాయాధికారులు
పెట్టుబడుల కోసం నానావస్థలు

అందిన రుణాలు అతితక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. రబీలోనైనా రుణాలు మంజూరు చేయాలని కౌలురైతులు కోరుతున్నారు. ఎరువులు, పురుగుమందుల ధరలు పెరగడంతో ఎకరాకు తక్కువగా లెక్కించినా రూ.35 వేలకు పైగా పెట్టుబడి ఖర్చవుతోంది. గతంలో పండిన ధాన్యం గ్రామాల్లోని కమీషన్ వ్యాపారులకు, మిల్లర్లుకు రైతులు అమ్ముకునేవారు. దీంతో ముందస్తుగా వ్యాపారులు, మిల్లర్లే పెట్టుబడులు పెట్టేవారు. ధాన్యం విక్రయించిన తర్వాత వారి సొమ్ములు వారు తీసుకునేవారు. ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిబంధన విధించింది. ఇక్రాప్ ఆధారంగానే కొనుగోలు చేస్తోంది. దీంతో ధాన్యం సొమ్ము నేరుగా ఇ-క్రాప్ జరిగిన భూయజమానుల ఖాతాల్లోనే పడుతున్నాయి. దీంతో వ్యాపారులు, మిల్లర్లు ముందస్తు పెట్టుబడులు పెట్టడం ఆపేశారు. దీంతో వ్యవసాయ పెట్టుబడులకోసం కౌలురైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకుల నుంచి పంట రుణాలిస్తే కౌలురైతులకు మేలు జరుగుతేంది. ప్రభుత్వం ఈ విధమైన చర్యలు మాత్రం తీసుకోవడం లేదు. దీంతో కౌలురైతులు పుస్తెలు సైతం తాకట్టుపెట్టి వ్యవసాయం చేయాల్సిన పరిస్థితులు దాపురించాయి. వ్యవసాయమంటేనే



కౌలురైతులు భయపడే పరిస్థితి నెలకొంది. రబీలోనైనా కౌతురైతులకు బ్యాంకు రుణాలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అంతా కోరుతున్నారు.

ప్రభుత్వ సాయం సైతం అందని పరిస్థితి

ఇ-క్రాప్ ఆధారంగానే ప్రభుత్వం అందించే రైతు భరోసా, బీమా, పంట నష్టపరిహారం అందుతున్నాయి. ఇ-క్రాప్‌లో భూ యజమాని పేరు తప్ప కౌలురైతుల పేర్లు నమోదు కావడం లేదు. కౌలురైతుల పేర్లు నమోదు కావాలంటే కౌలుకార్డులుండాలి. కౌలురైతులకు అవి అందడం లేదు. 2019లో కౌలుచట్టంలో చేసిన మార్పులు కౌలురైతులకు ఇబ్బందికరంగా మారాయి. దీంతో పంట దెబ్బతిన్న పరిహారంగానీ, బీమాగానీ, రైతుభరోసా సాయంగానీ కౌలురైతులకు అందడం లేదు. వ్యవసాయం కూడా చేయని భూయజమాని ఖాతాల్లోకి ఇవి చేరిపోతున్నాయి. ఇదంతా బహిరంగంగానే జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. దీంతో కౌలురైతులు తీవ్రంగా నష్టపోతున్నారు.

ధాన్యం బకాయిలు చెల్లించాలి

జిల్లా రైతాంగ సమస్యలు పరిష్కరించాలని డిఆర్‌ఒకు రైతు సంఘాల వినతి

ప్రజాశక్తి - ఏలూరు

జిల్లాలోని రైతులకు ధాన్యం బకాయిసొమ్ము వెంటనే చెల్లించాలని, ఆయిల్ పామ్ రైతులకు మొక్కలు అందించాలని రైతు సంఘాల జిల్లా సమన్వయ కమిటీ నాయకులు కోరారు. మంగళవారం కలెక్టరేట్‌లో డిఆర్‌ఒ మూర్తికి వినతిపత్రం అందజేశారు. రైతాంగ సమస్యలను కలెక్టర్ ప్రసన్నవెంకటేష్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కలెక్టరేట్‌లోని గాంధీ విగ్రహం వద్ద వినతిపత్రాలతో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపి రైతు సంఘం (స్ఫూర్తి భవనం) జిల్లా కన్వీనర్ రాయంకుల లక్ష్మణరావు, ఎపి రైతుసంఘం (అన్నే భవనం) జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా నాయకులు రాజనాల రామ్మోహనరావు, బికెఎంయు జిల్లా కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు మాట్లాడారు. జిల్లాలో రైతులు పండించిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలని కోరారు. కష్టపడి పండించిన ధాన్యం అమ్ముకోలేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు గోనెసంచులు అందించి రవాణాకు లారీలు, ట్రాక్టర్లు ఏర్పాటు చేయాలన్నారు. తేమ శాతం లెక్కింపులోనూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఆర్‌బికెల వద్ద తేమ శాతం నిర్ధారించి ఆ ప్రకారంగానే రైతుల నుండి ధాన్యం సేకరించాలన్నారు, వే బ్రిడ్జి కాటా వద్దకు మిల్లరు కాటా వద్ద ధాన్యం తూకంలో తేడాలు చూపిస్తున్నారని, కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసిన వే బ్రిడ్జి కాటానే ప్రామాణికంగా తీసుకోవాలన్నారు. 21 రోజులు దాటినా ధాన్యం డబ్బులు అందడం లేదన్నారు. ఆయిల్ పామ్ సాగుకు ముందుకు వస్తున్న రైతులకు సబ్సిడీపై మొక్కలు అందించాలని కోరారు. సంవత్సరాల తరబడి మొక్కల కోసం రైతులు ఎదురు చూడాల్సి వస్తోందని, అధిక రేట్లు పెట్టి కొనాల్సి వస్తోందన్నారు. దొండ పందిళ్లు, ఉద్యాన పంటలకు ఇవ్వాల్సిన సబ్సిడీ బకాయిల నిధులు విడుదల చేసి రైతులకు అందించాలన్నారు. మినీ గోకులం షెడ్ల బిల్లుల బకాయిలు, పశు బీమా పరిహారం నిధులు విడుదల చేసి పాడి రైతులకు అందించి ఆదుకోవాలని కోరారు. టార్పాలిన్లు, పురుగుమందుల స్ప్రేయర్లు వంటి వ్యవసాయ పరికరాలు కౌలు రైతులకు, పేద రైతులకు సబ్సిడీపై అందించాలన్నారు. రబీ సీజన్‌కు సంబంధించి కౌలు రైతులకు పంట సాగుదారు హక్కు పత్రాలిచ్చి వడ్డీలేని పంట రుణాలివ్వాలన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకానికి నిధులు కేటాయించి పనులు పూర్తి చేసి మెట్ట ప్రాంత భూములకు సాగునీరు అందించాలని కోరారు. గ్రీన్ ఫీల్డ్ హైవే భూనిర్వాసిత రైతులకు ప్రయివేటు మార్కెట్ విలువ ఆధారంగా పరిహారం పెంచి ఇవ్వాలని, సర్వీస్ రోడ్లు ప్రొవిజన్ కల్పించి బీటీ రోడ్లు నిర్మించాలన్నారు. విత్తన మొక్కజొన్న సాగు చేస్తున్న రైతులకు కంపెనీల నుండి అగ్రిమెంట్స్ ఇప్పించాలని, విత్తన కంపెనీలు రైతులను మోసగించకుండా చర్యలు చేపట్టాలన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్ల బిగింపు ప్రక్రియ నిలుపుదల చేయాలన్నారు. సుబాబుల్, జామాయిల్ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, ఆక్వా రైతులను ఆదుకోవాలని విద్యుత్ సబ్సిడీ పథకం ఆక్వా రైతులందరికీ ఇవ్వాలని కోరారు.

సిఐటియు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - చాట్రాయి

వచ్చేనెల 2,3,4 తేదీల్లో పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో జరిగే సిఐటియు రాష్ట్ర 16వ మహాసభను జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి కె.భాస్కర్‌రావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక రంగ కార్మికులు, పెయింటింగ్ వర్కర్స్, ఎలక్ట్రికల్ వర్కర్స్, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు భీమవరంలో మహాసభను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం ఆశా వర్కర్స్ యూనియన్(సిఐటియు) నాయకులు సింగనపల్లి పుల్లమ్మ మాట్లాడారు.

కుకునూరు : సిఐటియు రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని యూనియన్ జిల్లా నాయకులు యర్నం సాయికిరణ్ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు గోడ పత్రికలను సిఐటియు ఆధ్వర్యంలో జిసిసి కార్యాలయంలోని హమాలీ కార్మికులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా సాయికిరణ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కమిటీ సభ్యులు టి.సురేష్, హమాలీలు వేల్పుల శివ, లాడే వెంకట్రావు, దార చినరాజు, నరసింహారావు, శకపల్లి నాగార్జున, గరీబ్, సికిందర్, సాయిరాం పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం : సిఐటియు రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని ఆ యూనియన్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పసల సూర్యారావు, ఎస్‌కె.సుభాషిణి పిలుపునిచ్చారు. మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయం నుండి అశ్వారావుపేట రోడ్డు, కాకర్ల జంక్షన్, బిఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయం, మార్కెట్ రోడ్ మీదుగా పొట్టి శ్రీరాములు విగ్రహం వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్షులు పసుల సూర్యారావు, సిఐటియు నాయకులు బాలరాజు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు బి.బాలరాజు, జి.లక్ష్మణ్, ఆర్.నాగరాజు, పెంటయ్య, రాజు పాల్గొన్నారు.

చింతలపూడి : సిఐటియు రాష్ట్ర మహాసభను చేయాలని సిఐటియు మండల అధ్యక్షులు నత్త వెంకటేశ్వరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలో గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి బాలరాజు, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకులు పి.సరోజని, టి.మాణిక్యం, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు సరళ, దివ్య, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు వి.పద్మ, టి.వల్లి, వంశీ, డి.నాగమణి పాల్గొన్నారు.

గోపీనాథపట్నం సర్పంచి విష్ణుమూర్తికి సత్కారం

ఉంగుటూరు:పిఎంపి అసోసియేషన్ 60వ వసంతాలను పురస్కరించుకుని గోపీనాథపట్నం సర్పంచి, మండల పిఎంపి అసోసియేషన్ పూర్వపు అధ్యక్షులు పి.విష్ణుమూర్తి అరుదైన సత్కారం పొందారు. మంగళవారం తాడేపల్లిగూడెంలో జరిగిన వేడుకల్లో ఆయనను ఘనంగా సత్కరించారు. పిఎంపిల సేవలందిస్తూ మరోపక్క ప్రజాప్రతినిధులుగా ఉన్న వారిని సభలో సత్కరించారు. ఈ క్రమంలో విష్ణుమూర్తి వృత్తిపరంగా పిఎంపిగానూ, సర్పంచిగానూ ప్రజలకు సేవలందించడం అభినందనీయమని అసోసియేషన్ కేంద్ర అధ్యక్షులు ముఖేష్ అగర్వాల్ అన్నారు. అనంతరం శాలువ, జ్ఞాపికతో సత్కరించారు.

ధాన్యం రవాణాకు అందుబాటులో లారీలు

ప్రజాశక్తి - చింతలపూడి

ధాన్యం రవాణాకు అవసరమైన లారీలను అందుబాటులో ఉంచామని రవాణాశాఖ జిల్లా ఇన్‌ఛార్జి డిప్యూటీ కమిషనర్ ఎన్.రాజేంద్ర అన్నారు. యండపల్లి, రాఘవాపురంలో రైతులతో ధాన్యం రవాణా సమస్యలపై రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నిత్యం నాలుగైదు లారీలు అందుబాటులో ఉంటాయని, రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆయన వెంట తహశీల్దార్ కృష్ణజ్యోతి ఉన్నారు.

గుండెపోటుతో ఎంపిడిఒ కార్యాలయ ఉద్యోగి మృతి

టి.నరసాపురం:ఎంపిడిఒ కార్యాలయ ఎఒ పావులూరు శ్రీనివాసరావు మంగళవారం తెల్లవారుజామున కామవరపుకోటలోని తన నివాసంలో గుండెపోటుతో మృతి చెందారు. గతంలో ఇన్‌ఛార్జి ఎంపిడిఒగా, సూపరింటెండెంట్‌గానూ బాధ్యతలు నిర్వహించారు. శ్రీనివాసరావు మృతికి ఎంపిడిఒ ఎస్.తిరుపతి స్వామి, కార్యాలయ సిబ్బంది సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతి వ్యక్తం చేశారు.

శ్రీనివాసరావు(ఫైల్)

డంపింగ్ యార్డ్‌లు త్వరగా పూర్తిచేయాలి

జీలుగుమిల్లి:మండలంలో అసంపూర్తిగా ఉన్న డంపింగ్ యార్డ్‌లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా పంచాయతీ రీసెర్చ్ సెంటర్ కో ఆర్డినేటర్ శిరీష పంచాయతీ అధికారులను ఆదేశించారు. మంగళవారం తాటియాకులగూడెం, పి.అంకంపాలెం, కామయ్యపాలెం అంకన్నగూడెంలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను పరిశీలించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలను ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని వాటి పట్ల అలసత్వం ప్రదర్శించొద్దని కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి నాగేశ్వరావు,సెక్రటరీలు దేవప్రియుడు, వీరలక్ష్మీ, పద్మజ, సర్పంచులు బోగేశ్వరరావు, రాంబాబు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మురుగునీరు తొలగింపునకు చర్యలు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ముదినేపల్లి:ప్రజాశక్తి కథనానికి స్పందన లభించింది. ఎట్టకేలకు మురుగునీటి తొలగింపునకు కాంట్రాక్టర్ చర్యలు చేపట్టారు. నెల రోజులుగా బస్టాండ్ ముఖద్వారం వద్ద నిలిచి ఉన్న నీటిని మంగళవారం తొలగించారు. ఈనెల 26న 'రోడ్డు విస్తరణ పనులు ..ప్రజలకు ఇబ్బందులు' అనే శీర్షికతో ప్రజాశక్తిలో వార్త వెలువడిన విషయం తెలిసిందే. దీనిపై స్పందించిన రోడ్డు విస్తరణ పనులు చేపట్టిన కంట్రాక్టర్ బస్టాండ్ ముఖద్వారం వద్ద నిలిచి ఉన్న నీటిని కార్మికలతో తొలగింపచేశారు. దీంతో నెల రోజులు ప్రయాణీకులు, ద్విచక్ర వాహనదారులు, విద్యార్థులు, పాదచారులు పడుతున్న వెతలు తీరాయి.

హీలియం బెలూన్ పేలి చిన్నారులకు గాయాలు

ఆగిరిపల్లి:ఆగిరిపల్లి మెయిన్ సెంటర్‌లోని ఎస్‌ఎస్ రెస్టారెంట్‌పై వైసిపి నాయకులు ఏర్పాటు చేసిన హీలియం బెలూన్ పేలి ఇద్దరు చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు. సోమవారం జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. ఆగిరిపల్లికి చెందిన షేక్ అలియా తన కుమారై షేక్ మాలిన్(11)ను, తన ఇంటి పక్కనే ఉన్న మరో చిన్నారి పరసా మల్లికను తీసుకుని ఆగిరిపల్లిలోని సప్తగిరి గ్రామీణ బ్యాంక్‌కు డబ్బు తీసుకునేందుకు వెళ్లారు. ఆ ఇద్దరు చిన్నారులు బ్యాంక్ డాబా మీదకు వెళ్లి ఆడుకుంటున్నారు. ఈ క్రమంలో అదే కాంప్లెక్స్ పరిధిలోని ఎస్‌ఎస్ రెస్టారెంట్ పైన తోటపల్లి గ్రామానికి చెందిన వైసిపి నాయకులు, రెస్టారెంట్ యజమాని కలిసి ఏర్పాటు చేసిన వైసిపి నాయకుల ఫొటోలతో కూడిన హీలియం బెలూన్ పక్కనే ఉన్న పొగ గొట్టానికి తగిలి పేలడంతో మంటలు చెలరేగాయి. దీంతో డాబా మీద ఉన్న చిన్నారులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని ఆగిరిపల్లిలోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. మెరుగైన వైద్యం కోసం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఎస్‌ఐ ఎన్.చంటిబాబు ఘటనా స్థలాన్ని పరిశీలించి రెస్టారెంట్ యజమానిపై కేసు నమోదు చేశారు.

ఉప్పాకపాడు ఎస్‌డబ్ల్యూబిఎంను వినియోగంలోకి తేవాలి

ఉంగుటూరు:'ఉప్పాకపాడులోని ఎస్‌డబ్ల్యూబిఎం షెడ్డు ఇంతకాలం ఎందుకు నిరుపయోగంగా ఉంచారు.. రేపటి నుండే వాడుకలోకి తీసుకురావాలి' అని జెడ్‌పి సిఇఒ రవికుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన ఉప్పాకపాడులో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని (ఎస్‌డబ్ల్యూబిఎం) తనిఖీ చేశారు. గ్రామంలో ఇంటింటా తడిపొడి చెత్తలను సేకరించి వాటిని ప్రాసెసింగ్ చేసేలా పర్యవేక్షణ చేయాలని పంచాయతీ కార్యదర్శికి తగు సూచనలిచ్చారు. సర్పంచి నేదూరి వీరవెంకట మోహనరావు, పంచాయతీ విస్తరణాధికారి షేక్ షంషుద్దీన్, పంచాయతీ కార్యదర్శి జవ్వాది నాగేశ్వరరావు, గ్రేడ్-5 కార్యదర్శి అత్తులూరి శ్రావణి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

చిన్నంపేటలో గడపగడపకూ మన ప్రభుత్వం

చాట్రాయి:నూజివీడు ఎంఎల్‌ఎ మేకా వెంకట ప్రతాప్ అప్పారావు ఆధ్వర్యంలో మండలంలోని చిన్నంపేటలో మంగళవారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోపరేటివ్ యూనియన్ ఛైర్మన్ డి.రాఘవరెడ్డి, జెడ్‌పిటిసి సభ్యులు చెలికాని అనూష, చిన్నంపేట పిఎసిఎస్ అధ్యక్షులు పరసా చెన్నారావు, సర్పంచి పరసా ధనలక్ష్మి, ఎంపిటిసి సభ్యులు మిద్దె రాధ, ఎంపిడిఒ ఎన్.మురళీమోహన్, తహశీల్దార్ సిహెచ్.విశ్వనాథరావు పాల్గొన్నారు.

విద్యార్థులతో నాడు-నేడు పనులు

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నాడు - నేడు పథకం పనులకు విద్యార్థులను వినియోగిస్తూ వారితో వెట్టిచాకిరీ చేయిస్తున్న ఘటన పలువురిని విస్మయానికి గురిచేస్తుంది. పాఠాలు నేర్చుకోవాల్సిన విద్యార్థులు పారపట్టి మట్టిని మోస్తూ కనిపించారు. మంగళవారం మండలంలోని లక్కవరం ఎంపిపి పాఠశాల-1లో వెలుగు చూసిన ఈ సంఘటనపై పలువురు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. తమ పిల్లలను చదువుకునేందుకు బడికి పంపితే వెట్టిచాకిరీ చేయిస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులతో పనులు చేయించడంపై ఎంపిపి కొదమ జ్యోతి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి మందలించారు. అయినప్పటికీ ఆ ప్రధానోపాధ్యాయుని తీరు మారకపోవడం దారుణమని స్థానికులు పేర్కొంటున్నారు. అలాగే ఎంపిపి పాఠశాల-1లో జరిగిన నాడు-నేడు పనులపై విచారణ జరపాలని పలువురు కోరుతున్నారు అక్రమాలతో పాటు

లక్కవరం ఎంపిపి పాఠశాలలో నిర్వాకం

విద్యార్థులతో పనులు చేయించి కూలి రేట్లు జమా ఖర్చులు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ సంఘటనపై ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. దీనిపై ఎంఇఒ బి.రాముడిని వివరణ కోరగా విద్యార్థులతో వెట్టిచాకిరీ చేయిస్తున్న విషయం తన దృష్టికి వచ్చిందని తెలిపారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులకు తెలిపి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అన్నదాత ఆక్రందన..!

కౌలురైతులకు దక్కని భరోసా
ధాన్యం కొనుగోలులో తీవ్ర ఇబ్బందులు
అటకెక్కిన డెల్టా ఆధునికీకరణ
ధర లేక, మేత ధర పెరుగుదలతో ఆక్వా రైతులు గగ్గోలు
ధర హెచ్చుతగ్గులతో ఆయిల్‌పామ్ రైతులు కుదేలు
పంపుసెట్లకు విద్యుత్ మీటర్ల బిగింపు సన్నాహాలపై ఆందోళన

తమది రైతు ప్రభుత్వమని గొప్పలు చెప్పడం మినహా అన్నదాత ఆక్రందనలు పట్టించుకునే పాలకులే లేకుండా పోయారు. ప్రభుత్వాలు మారినా రైతన్నలను కష్టాలు మాత్రం వీడటం లేదు. రైతుభరోసా నుంచి బీమా, పంట నష్టపరిహారం ఏఒక్కటీ వాస్తవ సాగుదారుడైన కౌలురైతుకు అందడం లేదు. ధాన్యం కొనుగోలులో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు అన్నదాతకు కంటి మీద కునుకులేకుండా చేస్తోంది. పెరుగుతున్న పెట్టుబడి ఖర్చులకు.. ఇస్తున్న మద్దతు ధరకు పొంతన లేకుండాపోయింది. రోజురోజుకీ కష్టాలు పెరగడంతో సాగుదారులు వ్యవసాయం నుంచి తప్పకునే గడ్డు పరిస్థితులు నెలకొన్నాయి.

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

అందరికీ అన్నం పెట్టే అన్నదాత కంట్లో కన్నీటి సుడులు తిరుగుతున్నాయి. రెండు జిల్లాల్లో దాదాపు 39 లక్షల జనాభా ఉంది. 80 శాతానికిపైగా ప్రజలు వ్యవసాయమే జీవనాధారంగా ఉన్నారు. రెండు జిల్లాల్లోనూ ఖరీఫ్‌లో 5.50 లక్షలు, రబీలో 4.60 లక్షల ఎకరాల్లో వరిసాగు చేస్తున్నారు. లక్ష ఎకరాల్లో మొక్కజొన్న, మరో లక్షా 20 వేల ఎకరాల్లో పామాయిల్, దాదాపు 40 వేల ఎకరాల్లో పొగాకు, 50 వేల ఎకరాలకుపైగా విస్తీర్ణంలో మామిడి, ప్రత్తి, కొబ్బరి, మిరప వంటి అనేక పంటలు పండుతున్నాయి. దాదాపు రెండు లక్షల ఎకరాల్లో ఆక్వా సాగు ఉంది. గడిచిన ఏడాదిలో జిల్లా రైతాంగం పడిన ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. ఏడాది ఆరంభం జనవరిలో యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పోలవరం, భీమడోలు, నిడమర్రు వంటి అనేక మండలాల్లో యూరియా దొరక్క రైతులు క్యూలో నిలబడాల్సిన దుస్థితి రావడంతో ఆందోళనకు దిగడం సైతం జరిగింది. రెండు జిల్లాల్లోనూ మూడు లక్షల మంది వరకూ కౌలురైతులు

ఉండగా, అధికారులు నిర్ధేశించుకున్న కౌలుకార్డుల లక్ష్యం లక్షా 36 వేలు మాత్రమే. బ్యాంకు రుణాలు సైతం కౌలురైతులకు అంతంతమాత్రంగానే అందిన పరిస్థితి ఉంది. ప్రభుత్వం అందించే బీమా, దెబ్బతిన్న పంటల పరిహారం సైతం రైతులకు అందలేదు. 2021 ఖరీఫ్‌లో దెబ్బతిన్న 35,152 ఎకరాలకు సంబంధించిన పంట నష్టపరిహారం రూ.20.53 కోట్లు 2022లో రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసింది. ఈ పరిహారంలో ఒక్కశాతం కూడా కౌలురైతులకు అందలేదు.

వరి రైతుల ఇబ్బందులు తారాస్థాయికి చేరాయి. ఇ-క్రాప్ ఆధారంగా ధాన్యం కొనుగోలు విధానాన్ని ప్రభుత్వం తెచ్చింది. కౌలుకార్డులు ఇవ్వకపోడంతో ఇ-క్రాప్‌లో భూయజమానుల పేర్లే నమోదు చేశారు. దీంతో ధాన్యం సొమ్ము భూయజమానుల ఖాతాలోనే పడుతోంది. దీంతో కౌలురైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ఏడాది రబీ ధాన్యం విక్రయాలను రైతులు మే నెలాఖరుకు పూర్తి చేశారు. 21 రోజుల్లో జమ చేయాల్సిన ధాన్యం సొమ్ము నవంబర్ వరకూ కూడా పూర్తిస్థాయిలో జమచేయని పరిస్థితి నెలకొంది. రెండు జిల్లాల్లోనూ రబీలో రూ.1752 కోట్లు విలువ చేసే ధాన్యం విక్రయిస్తే జూన్ నెలాఖరుకు జమైన సొమ్ము రూ.412 కోట్లు మాత్రమే. మూడు లక్షలు దాటిన ధాన్యం సొమ్మును నిలుపుదల చేసి రైతులను ముప్పుతిప్పలు పెట్టింది. ఖరీఫ్‌లో తెచ్చిన నూతన ధాన్యం కొనుగోలు విధానం అత్యంత దారుణంగా మారింది. సంచులు లేక, సర్వర్లు పని చేయక, లారీలు లేక, తేమశాతం పేరుతో మిల్లర్ల కోత, తూకం తగ్గిందని రైతుల నుంచి మిల్లర్ల డబ్బు వసూలుతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. డిసెంబర్ పూర్తవుతున్నా ఖరీఫ్ ధాన్యం కొనుగోలు ఇప్పటికీ పూర్తికాని పరిస్థితి ఉంది. గడిచిన రబీలో ఎండు తెగులుతో ఉంగుటూరు నియోజవర్గంలో వరిపంట దెబ్బతింది. ఎకరాకు 25 బస్తాల దిగుబడి కూడా రాని పరిస్థితి నెలకొంది.



అయినా ప్రభుత్వం నుంచి ఎటువంటి సాయమూ అందలేదు. జులైలో కురిసిన వర్షాలకు ఎర్రకాలువ పొంగడంతో తాడేపల్లిగూడెం మండలంలోని పొలాలు నీటమునిగి రైతులు నష్టపోయారు.

హెచ్చుతగ్గులతో పామాయిల్ రైతులు కుదేలు

ఏలూరు జిల్లాలోని దాదాపు 22 మండలాల్లో లక్షా 20 వేల ఎకరాల్లో పామాయిల్ సాగవుతోంది. గడిచిన ఏడాది డిసెంబర్‌లో టన్ను పామాయిల్ ధర రూ.23 వేలు పలికింది. దీంతో కౌలురైతులు పామాయిల్ సాగువైపు మొగ్గుచూపారు. ఎకరాకు గతంలో కౌలు రూ.50 వేలు ఉండగా ధర బాగుండటంతో రూ.లక్ష నుంచి రూ.లక్షా 20 వేలు వరకూ కౌలు పెరిగింది. పంట చేతికొచ్చేసరికి మార్చి, ఏప్రిల్‌లో టన్ను ధర రూ.13 వేలకు పడిపోయింది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. పామాయిల్ సాగు విస్తరణలో మొక్కల అందజేతలో తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోంది. దీంతో మొక్కకు రూ.600కుపైగా చెల్లించి బ్లాకులో కొనుగోలు చేసుకోవాల్సి వస్తోంది.

మొక్కజొన్న రైతులు గగ్గోలు

జిల్లాలో దాదాపు లక్ష ఎకరాల్లో మొక్కజొన్న సాగవుతోంది. 50 వేల ఎకరాల్లో కమర్షియల్, మరో 50 వేల ఎకరాల్లో సీడ్స్ సాగవుతోంది. గత ఏప్రిల్‌లో మొక్కజొన్న కొనుగోలుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు. దీంతో దళారుల ఇష్టారాజ్యంగా మారింది. అప్పటి వరకూ క్వింటా ధర రూ.2300 ఉండగా, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రూ.2100కు పడిపోయింది. సీడ్స్ సాగుకు సంబంధించి కంపెనీలు రైతులకు అగ్రిమెంట్లు రాయపోవడంతో దిగుబడులు రాకపోయినా రైతులకు నష్టపరిహారం అందలేదు. దీంతో రైతులు మొక్కజొన్న సాగులో తీవ్ర నష్టాలను చవిచూశారు. పొగాకు, చెరకుకు సంబంధించి సరైన ధర లభించకపోవడంతో రైతులు నష్టాలు మూటగట్టుకున్నారు.

అటకెక్కిన ఆధునికీకరణ

జిల్లాలో డెల్టా ఆధునికీకరణ పూర్తిగా అటకెక్కింది. ఈ ఏడాది సైతం రెండు జిల్లాల్లోనూ ఆధునికీకరణ పనులు సాగలేదు. ఈ ఏడాది 40 పనులకు సంబంధించి రూ.150 కోట్లు విలువ చేసే ఆధునికీకరణ పనులకు అధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. అయితే ప్రభుత్వం ఆమోదం తెలపలేదు. గడిచిన రబీలోనూ ఆధునికీకరణ పనులు లేక సాగు నీరు కోసం రైతులు నానా ఇబ్బందులు పడ్డారు. కాళ్ల, పాలకోడేరు, ఆచంట, నిడమర్రు వంటి అనేక మండలాల్లో రైతులు రోడ్డెక్కే పరిస్థితి ఏర్పడింది. వైసిపి ప్రభుత్వం వచ్చాక ఆధునికీకరణ పనులు పూర్తిగా అటకెక్కాయి.

పంపుసెట్లకు విద్యుత్ మీటర్ల గుబులు

జిల్లాలోని మెట్ట ప్రాంతంలో దాదాపు లక్ష వరకూ వ్యవసాయ మోటార్లు ఉన్నాయి. పంపుసెట్లకు విద్యుత్ మీటర్లు బిగించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంపై రైతుల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. బెదిరించి రైతుల నుంచి దరఖాస్తులు తీసుకుని మీటర్ల బిగింపునకు ఏర్పాట్లు చేస్తోంది. వేసవిలో విద్యుత్ కోతలతో మెట్ట రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మొక్కజొన్న, పొగాకు, వేరుశెనగ, చెరకు, మిర్చి రైతులు సాగునీరుకోసం నలిగిపోయారు. దీంతో జీలుగుమిల్లి, లింగపాలెం, కొయ్యలగూడెం వంటి అనేక మండలాల్లో రైతులు సబ్‌స్టేషన్ల వద్ద ఆందోళనలకు దిగారు.

ఆక్వా రైతు విలవిల

రెండు జిల్లాల్లోనూ దాదాపు రెండు లక్షల ఎకరాల్లో రైతులు ఆక్వా సాగు చేస్తున్నారు. దీనిలో 90 వేల ఎకరాల్లో చేపల సాగు, మిగిలింది రొయ్యల సాగు ఉంది. ఈ ఏడాదిలో ఆక్వా మేత ధరలు విపరీతంగా పెరిగాయి. రొయ్య ధర మాత్రం భారీగా పడిపోయింది. వంద కౌంట్ ధర రూ.130కు పడిపోవడంతో రైతులు తీవ్ర నష్టాలను చవిచూశారు. దీంతో సరైన ధర ఇవ్వకపోతే క్రాప్ హాలిడే ప్రకటిస్తామని ఆక్వారైతులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దీంతో వందకౌంట్ ధర రూ.240గా నిర్ణయించి ప్రభుత్వం ఆదేశాలు జారీచేసినా ఆక్వా కంపెనీలు అమలు చేయలేదు. ప్రభుత్వం సైతం పట్టించుకోలేదు. ప్రస్తుతం వందకౌంట్ ధర రూ.210గా ఉంది. గడిచిన వేసవిలో విద్యుత్ కోతలతో ఆక్వా రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. డీజిల్ ఖర్చు తడిసిమోపెడైంది. ధరలు భారీగా పెరిగిపోవడం, పంటకు సరైన ధర లేకపోవడంతో ఆక్వా రైతులు ఈఏడాది తీవ్ర నష్టాలను చవిచూశారు.

మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలి

ప్రజాశక్తి - చింతలపూడి

పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించాలని చింతలపూడి ఎంపిపి రాంబాబు అన్నారు. మండలంలోని రేచర్ల పంచాయతీ అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆయన మంగళవారం సందర్శించారు. పిల్లలకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందిస్తున్నారా లేదా అని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్‌వాడీ పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలని సూచించారు.

విద్యార్థులకు భోజనం ప్లేట్లు అందజేత

ప్రజాశక్తి - ముసునూరు

విద్యార్థులకు భోజనం ప్లేట్లు అందించిన పూర్వ విద్యార్థులు

పాఠశాల విద్యార్థులకు పూర్వ విద్యార్థులు స్టీలు భోజనం ప్లేట్లు అందించారు. మండలంలోని రమణక్కపేట గ్రామంలో ఎలిమెంటరీ ఆదర్శ పాఠశాల పూర్వ విద్యార్థులు వేముల బక్కయ్య కుమారుడు లెనిన్, కుమార్తె సింధూజ ఒకటి, రెండో తరగతి విద్యార్థులకు స్టీలు భోజనం ప్లేట్లు మంగళవారం అందించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వారి ఇరువురిని అభినందించారు.

నేడు తాడేపల్లిలో దళితుల నిరసన

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

ఈ నెల 28వ తేదీన తాడేపల్లిలో ఎస్‌సి ఫైనాన్స్ డైరెక్టర్ కార్యాలయం వద్ద నిర్వహించే నిరసన కార్యక్రమానికి దళితులంతా తరలి రావాలని టిడిపిఎ ఎస్‌సి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుమర్తి రామారావు మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వైసిపి ప్రభుత్వంలో దళితులకు జరుగుతున్న అన్యాయాలపై, సబ్‌ప్లాన్ నిధుల దారి మళ్లింపుపై కార్పొరేషన్లను నిర్వీర్యం చేయటంపై టిడిపి రాష్ట్ర ఎస్‌సి సెల్ ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన ర్యాలీ విజయవంతం చేయాలని కోరారు.

టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా రవి

ప్రజాశక్తి - టి.నరసాపురం

కొండపల్లి రవి

టిడిపి బిసి సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా కొండపల్లి రవి ఎంపికయ్యారు. టిడిపి అధిష్టానం తన సేవలను గుర్తించి తనను బిసి సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శిగా ఎంపిక చేయడం సంతోషదాయకమన్నారు. పార్టీ తనపై ఉంచిన నమ్మ కాన్ని వమ్ము చేయకుండా నిరంతరం పార్టీ కోసం, బిసిల ఐక్యత కోసం కృషి చేస్తాన న్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి బిసిలకు చేస్తున్న అన్యాయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుకు, జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్‌కు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడుకు, బిసి ఫెడరేషన్ అధ్యక్షులు కొల్లు రవీంద్రకు కృతజ్ఞతలు తెలిపారు.


విద్యార్థులకు ట్యాబ్‌లు అందిస్తున్న ఎంఎల్ఎ డిఎన్ఆర్

ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - ముదినేపల్లి

పేద విద్యార్థుల ఉన్నతికి ప్రభుత్వం అందిస్తున్న ట్యాబ్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కైకలూరు ఎంఎల్ఎ దూలం నాగేశ్వరరావు కోరారు. ముదినేపల్లిలో మంగళవారం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఆయన ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మాట్లాడుతూ పేద విద్యార్థులకు అందిస్తున్న ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రామిశెట్టి సత్యనారాయణ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, జెడ్‌పిటిసి సభ్యులు ఈడే వెంకటేశ్వరమ్మ, వైస్ ఎంపిపిలు సిహెచ్.సునీత, రాచూరి రాధా, వైసిపి మండల కన్వీనర్ ఎం.ఏసుబాబు, గ్రామ సర్పంచి నిమ్మగడ్డ కైకమ్మ, ఎంపిడిఒ పి.మల్లీశ్వరి, పార్టీ నేతలు శీలం రామకృష్ణ, కె.గోవిందరాజులు, బేతపూడి వెంకటరమణ, ఈడే వెంకటేశ్వరరావు, గూడపాటి ప్రసాద్, సోమ సత్యనారాయణ, సాయి, ఎం.రాంబాబు, రాచూరి కుమార్, ఇఒపిఆర్‌డి టివి.సారధి, హెచ్‌ఎం వి.ప్రభుదాస్, దివి సతీష్, కె.విష్ణువర్ధన్ పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదు పరిష్కారానికి చర్యలు

భీమడోలు: స్పందన ఫిర్యాదుపై సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టారు. గుండుగొలను - కొవ్వూరు జాతీయ రహదారిపై సూరప్పగూడెం వద్ద నిర్మించిన మురుగుకాలువ ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని స్పందన కార్యక్రమంలో గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన జిల్లాస్థాయి అధికారులు వారం రోజుల క్రితం ఆ ప్రాంతాన్ని సందర్శించారు. సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతాన్ని జాతీయ రహదారుల శాఖ స్థానిక ప్రాజెక్ట్ డైరెక్టర్ సురేంద్ర మంగళవారం పరిశీలించారు. మురుగుకాలువ కు సమాంతరంగా మరో మురుగు కాలువను ఏర్పాటు చేస్తామన్నారు. రాకపోకలకు అనువుగా చర్యలు చేపడతామని చెప్పారు. నెలరోజుల్లో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచి వెజ్జు బాలాజీ నాయుడు, ఎంపిటిసి ఇంజేటి జూనియర్, తహశీల్దార్ షంషుద్దీన్, విఆర్ఒ నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి టి.ముత్తయ్య పాల్గొన్నారు.

నేరాలు - ఘోరాలు

బాలికను వేధిస్తోన్న యువకునికి దేహశుద్ధి

ప్రజాశక్తి - ముదినేపల్లి

స్కూల్ నుంచి ఇంటికి వస్తున్న బాలిక వెంటపడి బ్యాగ్ లాక్కుని వేధించిన యువకునికి స్థానికులు దేహశుద్ధి చేసిన సంఘటన మంగళవారం సాయంత్రం ముదినేపల్లిలో చోటు చేసుకుంది. బాలిక తెలిపిన వివరాల ప్రకారం... ముదినేపల్లి హైస్కూల్‌లో తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని మంగళవారం సాయంత్రం 4:30 గంటల సమయంలో స్కూల్ నుంచి ఇంటికి వస్తున్న బాలికను కొన్ని రోజులుగా గమనిస్తున్న స్థానిక మెకానిక్ షాపులో పని చేస్తున్న యువకుడు వెనుక నుంచి వచ్చి బ్యాగ్ లాగి బాలికను అల్లరి చేయసాగాడు. దీంతో ఆ బాలిక తోటి విద్యార్థులకు చెప్పడంతో ఆ విద్యార్థులు, ఆటోవాలాలు కలిసి యువకునికి దేహశుద్ధి చేశారు. అయినా ఆ యువకుడు గంట సమయం తర్వాత బాలిక ఇంటి సమీపంలోకి వెళ్లి ఆ బాలిక కోసం వెతుకుతూ అల్లరి చేయసాగాడు. దీంతో స్థానికులు కలుగ చేసుకోవడంతో అక్కడ నుంచి వెళ్లిపోయాడు. రాత్రి ఎనిమిది గటంల సమయంలో బాలిక పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు యువకుని పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు.

పిచ్చికుక్కల దాడిలో నలుగురికి గాయాలు

ప్రజాశక్తి - చింతలపూడి

పిచ్చికుక్కల దాడిలో ఒక చిన్నాయి, ముగ్గురు వ్యక్తులు మొత్తం నలుగురు గాయాలపాలయ్యారు. చింతలపూడి పట్టణంలో మంగళవారం సాయంత్రం ఓ చిన్నారిపై పిచ్చికుక్కలు దాడి చేసి గాయపరిచాయి. ముస్లిం వీధిలో ఈ పిచ్చికుక్కల దాడిలో ముగ్గురు గాయాలపాలయ్యారు. నలుగురు చింతలపూడి ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందారు. పిచ్చికుక్కల ధాటికి చిన్నారులను బయటకు పంపించేందుకు తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. చిన్నారులపైనే కాకుండా పెద్దవారిపై కూడా పిచ్చికుక్కలు దాడి చేస్తున్నాయని పట్టణ వాసులు వాపోతున్నారు. పిచ్చికుక్కలు దాడి చేయడం ఈ నెలలో ఈ ఐదోసారని స్థానికులు చెబుతున్నారు. ఉన్నతాధికారులు దృష్టి సారించాలని కోరుతున్నారు.

ప్రజాశక్తి ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

గిరిజనులకు భూ పట్టాలివ్వాలి : వ్యకాస

ప్రజాశక్తి - టి.నరసాపురం

జెండా ఆవిష్కరణ చేస్తున్న నాయకులు

గిరిజనులు, దళిత పేదలు సాగు చేస్తున్న భూములకు పట్టాలు మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రవి డిమాండ్ చేశారు. మండలంలోని రామమ్మగూడెంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా శిక్షణ తరగతులను ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తామ ముత్యాలమ్మ మంగళవారం ప్రారంభించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు మానుకొండ జీవరత్నం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ కార్మిక సంఘం అనేక పోరాటాలు నిర్వహించిందన్నారు. మండలంలోని గిరిజనులు, దళితులు, పేదలు సాగు చేస్తున్న భూములకు సాగు పత్రాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పిల్లి రామకృష్ణ, జిల్లా సహాయ కార్యదర్శులు తుమ్మల సత్యనారాయణ, మడకం సుధారాణి, మహంకాళి, జిల్లా ఉపాధ్యక్షులు, పిల్లి మురళి, తుట్టి దుర్గ పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ప్రజాశక్తి ప్రత్యేక దృష్టి : ఆర్‌డిఒ

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం


క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఆర్‌డిఒ

ప్రజా సమస్యలపై ప్రజాశకి ప్రత్యేక దృష్టి సారించడంలో ప్రత్యేకత చాటుకుందని ఆర్‌డిఒ ఝాన్సీ రాణి అన్నారు. ప్రజాశక్తి 2023 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆమె మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ప్రజాశక్తి తనదైన ప్రత్యేక శైలిని, గుర్తింపును చాటుకుందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాశక్తి సిబ్బందికి ఆమె శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఒ కార్యాలయ ఎఒ ఎం.సోమేశ్వరరావు, ప్రజాశక్తి విలేకరి ఎ.రంగా, ప్రతినిధి ఎం.మాణిక్యాలరావు పాల్గొన్నారు.

ఘనంగా వంగవీటి రంగ కాంస్య విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - భీమడోలు

భీమడోలు సంతపేటలో కాపు యువత ఆధ్వర్యంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన వంగవీటి రంగ కాంస్య విగ్రహాన్ని వంగవీటి రాధాకృష్ణ సోమవారం రాత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉంగుటూరు ఎంఎల్ఎ పుప్పాల వాసుబాబు హాజరయ్యారు. వైసిపి ఉంగుటూరు నియోజకవర్గ యువజన నాయకులు పుప్పాల కార్తీక్ రంగ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.

విద్యుత్ శాఖ డిఇ అంబేద్కర్‌కు సత్కారం

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం

కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగల సమస్యకు పరిష్కారం చూపిన విద్యుత్ శాఖ జంగారెడ్డిగూడెం డివిజన్ ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ కెఎం.అంబేద్కర్‌ను ఆ ప్రాంత ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఘనంగా సత్కరించారు. స్థానిక 4, 5 వార్డుల్లో ప్రమాదకరంగా కిందికి వేలాడుతున్న విద్యుత్ తీగల సమస్యపై స్పందించిన డిఇ అంబేద్కర్ తక్షణమే వాటిని సరిచేసి సమస్యను పరిష్కరించారు. ఈ క్రమంలో డిఇ అంబేద్కర్‌కు 4, 5 వార్డుల కౌన్సిలర్లు కరుటూరి రమాదేవి, వలవల తాతాజీ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. స్థానికులు శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం కౌన్సిలర్లు కరుటూరి రమాదేవి, వలవల తాతాజీ మాట్లడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయడంతో ప్రజల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. 4, 5 వార్డుల్లో విద్యుత్ వైర్లు కిందికి ఉండటంతో వార్డు ప్రజలు ఇళ్ల నిర్మాణాలకు ఇబ్బందులు కలుగుతున్నాయని అధికారులకు తెలుపగా డిఇ అంబేద్కర్ ఆదేశాలతో విద్యుత్ శాఖ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టి సమస్యను పరిష్కరించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్రోజు తాతాజీ, కొండాబత్తుల మురళి, బండారు లక్ష్మణరావు, మంగా రామకృష్ణ, కుసుమ హరనాధ్, సీత తుంగా నాగు, మేడిది బాలబ్రహ్మం పాల్గొన్నారు.


అంబేద్కర్‌ను సత్కరిస్తున్న స్థానికులు

గిరిజన యువతకు శిక్షణ

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

మాట్లాడుతున్న ఎస్‌పి రాహుల్‌దేవ్‌శర్మ

ఏజెన్సీ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న గిరిజన యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మండలంలో ఐటిడిఎ సహకారంతో క్షేత్రస్థాయిలో ఇస్తున్న తర్ఫీదు కార్యక్రమాన్ని ఎస్‌పి రాహుల్‌దేవ్‌శర్మ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్రమైన తర్ఫీదు ఎలా పొందాలనే అంశంపై యువతకు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ ఉద్యోగ నియామకాల కోసం రానున్న కాలంలో నోటిఫికేషన్ విడుదల చేస్తున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సౌజన్యంతో గిరిజన ప్రాంతాల్లో యువతకు పోలీసు ఉద్యోగాల కల్పనలో అవసరమైన తర్ఫీదును ఇస్తున్నారు. ఈ తర్ఫీదు కార్యక్రమాన్ని ఎస్‌పి పరిశీలించిన పలు సూచనలు చేశారు. ఎస్‌పితో పాటు పోలవరం డిఎస్‌పి లతాకుమారి, బుట్టాయగూడెం ఎస్ఐ జయబాబు ఉన్నారు.

ఒటిఎస్ పట్టాలు ఇప్పించండి

'గడపగడపకూ మన ప్రభుత్వం'లో ఎంఎల్ఎకు బాధితుల మొర


ఎంఎల్ఎకు సమస్యలు వివరిస్తున్న ప్రజలు

ప్రజాశక్తి - ఉంగుటూరు

ఉంగుటూరులో ఎన్నో ఏళ్ల నుంచి నివాసం ఉంటూ ఎంజైమెంట్ సర్టిఫికెట్‌తో హౌసింగ్ రుణాలతో ఇళ్లు నిర్మించుకన్నా, వన్ టైమ్ సెటిల్‌మెంట్ (ఒటిఎస్)లో రూ.10 వేలు చెల్లించినా ఇప్పటివరకు పట్టాలు ఇవ్వలేదంటూ పలువురు బాధితులు ఎంఎల్ఎ పుప్పాల వాసుబాబు దృష్టికి తీసుకొచ్చారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాత్రి ఆయన ఉంగుటూరులో పర్యటించారు. ఈ సందర్భంగా పేదలు మాట్లాడుతూ తమకు ఒటిఎస్ దస్తావేజు పట్టా ఇస్తామని రూ.10 వేలు కట్టించుకున్నా ఇప్పటివరకు ఇవ్వలేదని ఎంఎల్ఎ వద్ద విన్నవించారు. దీనిపై స్పందించిన ఎంఎల్ఎ మాట్లాడుతూ విచారణ చేయాలని అధికారులను ఆదేశించారు. డ్రెయినేజీలు నిర్మించాలని, సామాజిక పింఛన్లు రద్దు చేయడం అన్యాయమని పలువురు బాధితులు వాపోయారు. ఈ కార్యక్రమంలో సర్పంచి బండారు సింధు, ఎంపిపి గంటా శ్రీలక్ష్మి, జెడ్‌పిటిసి సభ్యులు కొరిపల్లి జయలక్ష్మి, వైసిపి మండల కన్వీనర్ మరడ మంగారావు, ఎంపిటిసి సభ్యులు బాలకృష్ణ, రాంబాబు పాల్గొన్నారు.

కైకలూరు రూరల్ : ప్రజా సమస్యల పరిష్కారానికి, అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడం కోసం గడపగడపకూ మన ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు ఎంఎల్ఎ దూలం నాగేశ్వరారావు అన్నారు. మండలంలోని ఆచవరం గ్రామ సచివాలయ పరిధిలోని వింజరం గ్రామ పంచాయతీలో మంగళవారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వెంకట కృష్ణ మోహన్ పాల్గొన్నారు.

పీజీ రెండో సెమిస్టర్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఏలూరు

సర్‌సిఆర్ రెడ్డి అటానమస్ కళాశాలలో నవంబర్‌లో జరిగిన పీజీ మొదటి సంవత్సరం (రెండో సెమిస్టర్) (2021-22 బ్యాచ్) పరీక్షా ఫలితాలను మంగళవారం పీజీ కోర్సుల కరస్పాండెంట్ కానాల శ్రీనివాసరావు విడుదల చేశారు. విద్యార్థులు తమ పరీక్షా ఫలితాలను కళాశాల వెబ్‌సైట్ www.sircrreddycollege.ac.in ద్వారా తెలుసుకోవచ్చని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కెఎ.రామరాజు తెలిపారు. ఉత్తీర్ణులైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీజీ కోర్సుల డైరెక్టర్ డాక్టర్ కెవిఆర్ఎన్ఎస్.కొండయ్యరావు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ కె.విశ్వేశ్వరరావు, అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ వైవిఆర్ఎస్.బాబు, కె.ఆనందరావు, జిఎం.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

'జగన్ పాలనలో పెరుగుతున్న నిరుద్యోగం'

ప్రజాశక్తి - నూజివీడు

నూజివీడులో...

దేశంలోని నిరుద్యోగంలో మన రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని, ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానన్న ముఖ్యమంత్రి మూడున్నరేళ్లల్లో ఎందుకు ప్రకటించలేదని టిడిపి నూజివీడు నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎంఎల్ఎ ముద్దరబోయిన వెంకటేశ్వరావు అన్నారు. పట్టణంలోని 11వ వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో టిడిపి నూజివీడు పట్టణ అధ్యక్షులు మలిశెట్టి జగదీష్, ప్రధాన కార్యదర్శి పల్లి నాగరాజు, కౌన్సిలర్ దాసరి స్వామి, తిరుమల శెట్టి సాధన లక్ష్మీ స్రవంతి, రాష్ట్ర బిసి సెల్ సాధికార కమిటీ సెక్రటరీ తలపంటి రాజశేఖర్, క్లస్టర్ ఇన్‌ఛార్జి మండా శ్రీనివాసరావు, టౌన్ మాజీ అధ్యక్షులు కుమార్, మాజీ కౌన్సిలర్ కందుపల్లి చెన్నారావు, పార్టీ ప్రెసిడెంట్ శీలం పద్మ, చలమాల కిరణ్‌కుమార్, నల్లిబోయిన కోటేశ్వరావు, గాజుల రాజేష్, జాదం లక్కోజి, కందుపల్లి రాజేష్ పాల్గొన్నారు.

కైకలూరు రూరల్ : రాష్ట్రంలో వైసిపి అసమర్ధ పాలనకు చరమగీతం పాడాలని మాజీ ఎంఎల్ఎ జయమంగళ వెంకటరమణ అన్నారు. పట్టణంలోని ఇస్లాంపేటలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. టిడిపి అధికారంలోకి వస్తే అన్ని సమస్యలు పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్ ఇన్‌ఛార్జులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాలో 7650 మందికి ద్వైవార్షిక లబ్ధి

ఏలూరు: అర్హులు ఏ కారణం చేతనైనా సంక్షేమ పథకాల లబ్ధి అందుకోలేకపోయిన అర్హులకు మరో అవకాశం ఇచ్చి వాటిని పరిశీలించి జిల్లాలో 7,650 మందికి రూ.11.23 కోట్లను మంజూరు చేశామని కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలిపారు. మంగళవారం వర్చువల్ విధానం ద్వారా సిఎం జగన్ తన క్యాంపు కార్యాలయం నుండి నవరత్నాలు సంక్షేమ పథకాల్లో అర్హత ఉండి రాష్ట్రవ్యాప్తంగా మిగిలిపోయిన 2,79,065 మంది లబ్ధిదారులకు రూ.590.91 కోట్లను కంప్యూటర్ బటన్ నొక్కి వారి ఖాతాల్లో జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని మంగళవారం ఏలూరు కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి కలెక్టర్‌తో పాటు డిఆర్‌డిఎ పీడీ విజయరాజు, సాంఘిక సంక్షేమ శాఖ జెడి మధుసూదనరావు, జిల్లా వ్యవసాయ అధికారి వై.రామకృష్ణ, ఇతర అధికారులు వీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన 7,650 మందికి రూ.11.23 కోట్ల ఆర్థిక ప్రయోజనం కలిగిందన్నారు.

నేడు వికలాంగులకు బస్‌పాసులు అందజేత

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

వికలాంగులకు ఎపిఎస్‌ఆర్‌టిసి బస్సుపాసులను ఇస్తుంది. కన్నాపురం, కెఆర్‌పురం, కామయ్యకుంట, పులిరామన్నగూడెం, రాజనగరం గ్రామాల్లో ఈ నెల 28వ తేదీ బుధవారం ఆయా సచివాలయాల వద్ద బస్సుపాసులను ఇవ్వనున్నారు. ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించే ఈ కార్యక్రమాన్ని వికలాంగులు వినియోగించుకోవాలని ఆర్‌టిసి అధికారులు తెలిపారు. వికలాంగులు ఆధార్ కార్డ్, సదరం/వికలాంగుల సర్టిఫికెట్, ఆఫ్ ఫొటో, రూ.100తో రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు ఆర్‌టిసి కండక్టర్లు కె.కృష్ణారావు 7981251034, టి.సత్తిబాబు 738299469 సంప్రదించాలని తెలిపారు.

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, TANUKU
O.S.571/2020
Between:
Bank of Baroda (Erstwhile vijaya Bank), Tanuku ...Plaintiff
Vs
Midde Krishna Kumari another ...Defendants
వాది తరుపున చేసిన ప్రకటన
ప్రతివాదులు: 1.మిద్దే క్రిష్ణ కుమారి, W/o.వీరయ్య, హిందువు, స్త్రీ, 44 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
2.దొంగా సోమేశ్వరరావు, S/o.ముసలయ్య, హిందువు, పురుషుడు, 38 సం॥లు, పాలకొల్లు.
పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీకోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. ఏమనగా మీరు ది.30-12-2022 తేదిన ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పైకోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను అట్లుకాని యెడల మీపై పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపర్చడమైనది.
N.Ravi Shankar
Advocate, Tanuku.

మహారాజశ్రీ 10వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు మరియు SC, ST కోర్టు, రాజమహేంద్రవరం
MVOP 204/2019
Between:
Kancharla Subba Lakshmi ...*Petitioner*
AND
Medidhi Sandeep, S/o. Vijay Bhaskar, Driver, D.No. 5-19, Yenuguvari Lanka, Narasapuram, W.G.Dist., ...*Respondent*
నోటీసు
పై నెంబరు గల దావాలో పై నెంబరు గల 1వ రెస్పాండెంటు పై కోర్టు వారి ఎదుట **ది. 04-1-2023వ తేదీని ఉదయం 10 గంటలకు** స్వయంగా గాని, అడ్వకేటు గారి ద్వారా గాని హాజరయి ఆక్షేపణలు తెలియజేసుకోవలసి యున్నది. అట్లు హాజరు కాని పక్షము నందు మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.
జి.వెంకటేష్, అడ్వకేట్
పిటీషనరు తరపు అడ్వకేటు
రాజమండ్రి 18-12-3, కృష్ణా నగర్
19-12-2022 రాజమండ్రి
సెల్: 9642030340

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, TANUKU
O.S.574/2020
Between:
Bank of Baroda (Erstwhile vijaya Bank), ...Plaintiff
Vs
Vemula Jayaraju another ...Defendants
వాది తరుపున చేసిన ప్రకటన
ప్రతివాదులు: 1.వేముల జయరాజు, S/o.యర్రయ్య, హిందువు, పురుషుడు, 40 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
2.కట్టా మురళి, S/o.వెంకటేశ్వరరావు, హిందువు, పురుషుడు, 36 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీకోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. ఏమనగా మీరు ది.29-12-2022 తేదిన ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పైకోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను అట్లుకాని యెడల మీపై పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపర్చడమైనది.
N.Ravi Shankar
Advocate, Tanuku.

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, TANUKU
O.S.553/2020
Between:
Bank of Baroda (Erstwhile vijaya Bank), Tanuku ...Plaintiff
Vs
Vemula Uma Varalakshmi another ...Defendants
వాది తరుపున చేసిన ప్రకటన
ప్రతివాదులు: 1.వేముల ఉమావరలక్ష్మీ, W/o.గంగాధరరావు, హిందువు, పురుషుడు, 61 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
2.కొండేటి రాణి, W/o.బుజ్జిబాబు, హిందువు, స్త్రీ 44 సం॥లు, డోరునెం.22-5-2, పాలకొల్లు.
పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీకోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. ఏమనగా మీరు ది.30-12-2022 తేదిన ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పైకోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను అట్లుకాని యెడల మీపై పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపర్చడమైనది.
N.Ravi Shankar
Advocate, Tanuku.

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, TANUKU
O.S.186/2020
Between:
Bank of Baroda (Erstwhile vijaya Bank), Alamuru ...Plaintiff
Vs
Relangi padmavathi another ...Defendants
వాది తరుపున చేసిన ప్రకటన
ప్రతివాదులు: 1.రేలంగి పద్మావతి, W/o.నరసింహమూర్తి, హిందువు, స్త్రీ, 52 సం॥లు, పాలకొల్లు.
2.వేముల ప్రసాద్, S/o.వెంకటరత్నం, హిందువు, పురుషుడు, 55 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీకోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. ఏమనగా మీరు ది.29-12-2022 తేదిన ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పైకోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను అట్లుకాని యెడల మీపై పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపర్చడమైనది.
T.Ramadevi
Advocate, Tanuku.

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, TANUKU
O.S.196/2020
Between:
Bank of Baroda (Erstwhile vijaya Bank), ...Plaintiff
Vs
Midde Lalitha Kumari another ...Defendants
వాది తరుపున చేసిన ప్రకటన
ప్రతివాదులు: 1.మిద్దే లలిత కుమారి, W/o.రామారావు, హిందువు, స్త్రీ, 40 సం॥లు, గగ్గిపర్రు, యలమంచిలి మండలం.
2.పితాని సత్యనారాయణ, S/o.గాంధీ, హిందువు, పురుషుడు, 47 సం॥లు, పాలకొల్లు.
పై నెంబరు దావా గ్రంథములో ప్రతివాదులైన మీకు ఎన్ని పర్యాయములు సమన్లు పంపించిననూ మీకు అమలు జరగనందున శ్రీకోర్టు వారి ఆదేశముల ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయడమైనది. ఏమనగా మీరు ది.30-12-2022 తేదిన ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయముగా గాని, ప్లీడరు ద్వారా గాని పైకోర్టు నందు హాజరై మీ తాలూకా ఆక్షేపణలు తెలియజేసుకొనవలసినదిగాను అట్లుకాని యెడల మీపై పరోక్షమున తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియపర్చడమైనది.
T.Ramadevi
Advocate, Tanuku.

పత్రికా ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా.
EA.70/2022 in EP No.27/2021 in O.S.No.403/2015
బిట్వీన్:
వెజ్జు దేవి వరప్రసాద్ మరియు మరి ఒకరు ...క్లైమ్ పిటిషనర్స్
మరియు
చిలుకూరి చిన సత్యనారాయణ మరియు ఇతరులు ...రెస్పాండెంట్స్
టు:
3వ రెస్పాండెంట్: చిలుకూరి దుర్గారావు, తండ్రి ధర్మారావు, హిందు, మగ, 50 సం॥లు, వ్యవసాయము, R/o.డోరునెం.6-18, ద్వారాక తిరుమల గ్రామము మరియు మండలము, పశ్చిమగోదావరి జిల్లా.
పై నంబరు గ్రంథములో మీరు 3వ రెస్పాండెంట్ అయివున్నారు. మేము ఎన్నిసార్లు కోర్టు ద్వారా మీకు సమన్లు పంపించిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. అందువలన శ్రీకోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం పత్రికా ముఖంగా తెలియజేయునది ఏమనగా ది.19.1.2023వ తేదీన, పై నెంబరు గ్రంథములో శ్రీ కోర్టు వారి యెదుటను హాజరు నిమిత్తము వాయిదా అయివున్నది. కావున ఆరోజు ఉదయము 10.30 ని॥లకు స్వయంగా గాని లేదా మీ అడ్వకేట్ గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేనియెడల సదరు పై నెంబరు గ్రంథముల మీ యొక్క పరోక్షంగా విచారించబడును.
మాగంటి లక్ష్మణ్‌కుమార్, కె.వి.ఎస్.సోమయాజి
న్యాయవాదులు, ఏలూరు. సెల్: 9885279889